
ప్రజాశక్తి
బుధవారం 14 మే 2025





కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సైదాపురం

సైదాపురం మండల కేంద్రంలోని పాఠశాలలో మంగళవారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎంఎల్ఎ కురుగొండ్ల రామకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పారు.అనంతరం జెడ్‌పిటిసి చిత్తలూరు పోలయ్య, మాట్లాడుతూ చుట్టుపక్కల 30 గ్రామాలకు పాత హాస్పిటల్ భవనం సర్కిల్ వద్ద బస్ షెల్టర్ లేకపోవడంతో రోడ్డుపైనే పడిగాపులు గాయాల్సి వస్తుందన్నారు. చొరవ తీసుకొని బస్సు షెల్టర్ నిర్మించాలని ఎంఎల్‌ను కోరారు. తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ పురుషోత్తం శివకుమార్, మండల అధ్యక్షులు కట్టా మోహన్ కష్ణారెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, దిలీప్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, వరదబండి వెంకటేశ్వర్లు రెడ్డి,వరిగొండ సురేంద్ర ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ

చేపల మార్కెట్ నిర్వహణలో నిర్లక్ష్యం

దుర్గంధం వెదజల్లుతున్న వైనం -ఇబ్బందులుపడుతున్న జనం



అధునాతన సౌకర్యాలతో నిర్మించిన చేపల మార్కెట్ ఇదే..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో అధునాతన సౌకర్యాలతో నిర్మించిన చేపల మార్కెట్ దుర్గంధం వెదజల్లుతూ ప్రజలకు అసౌకర్యంగా మారింది. పెద్ద సిటీలలో ఉండే విధంగా పట్టణంలో చేపల మార్కెట్ ను మానుగుంట మహీధర్‌రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించారు. అన్ని సౌకర్యాలతో దాదాపు 50 లక్షల ఖర్చుతో చేపల మార్కెట్‌ను ప్రారంభించారు. కొన్నేళ్లపాటు చేపల మార్కెట్ బాగానే నడిచింది. గత కొంతకాలంగా నిర్వహణ లోపంతో చేపల మార్కెట్ దుర్గంధ భరితంగా మారింది. అందుకు మున్సిపల్ సిబ్బంది తొలగించకపోవడమే కారణమంటున్నారు. నిర్వహణ లోపం వల్ల చేపల మార్కెట్ ప్రజలకు ఉపయోగపడకపోగా ఇబ్బందికరంగా మారింది. చేపల మార్కెట్ పరిస్థితి అధ్వానంగా మారిన విషయం గత ప్రభుత్వ హయాంలోనే మున్సిపల్ అధికారుల దష్టికి వ్యాపారులు తీసుకెళ్లారు. కొద్ది రోజులు పాటు ప్రతిరోజు మార్కెట్లోని వ్యర్థాలను తొలగించే ప్రయత్నంచేశారు. ప్రస్తుతం ఏమైందో ఏమో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. చేపలు మార్కెట్ ఆనుకొని నివాసాలు ఉండటంతో పాటు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఉంది. ఆ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ప్రజలు నిత్యం వందల సంఖ్యలో వస్తుంటారు. దీంతో వచ్చే ప్రజలు ముక్కులు మూసుకుని ఉండటం కనిపిస్తుంది. కార్యాల యంలో పనిచేసే సిబ్బంది పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. మున్సిపల్ అధికారులు చేపల మార్కెట్ చక్కగా నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.



వ్యర్థాలతో ఉన్న మార్కెట్

పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - మర్రిపాడు

పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ మండలంలోని డిసి పల్లి పొగాకు బోర్డు ఎదుట ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతులు ధర్నా చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మూలి వెంగయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పొగాకు ఉత్పత్తి పెరిగిందని, అందులో భాగంగా దేశంలోనూ పొగాకు ధర తగ్గిపోయిందని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి ఏ పంటకు సక్రమంగా మద్దతు ధరలు కల్పించడం లేదన్నారు. ధరలస్థిరీకరణ కోసం నిధులు కేటాయించడం లేదన్నారు. దీనివల్ల రైతులు, కౌలు రైతులు ప్రతి ఏడాది తీవ్ర నష్టాలకు భారినపడి ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. గత ఏడాది క్వింటా రూ 35 వేలకుకొనుగోలు చేసిన వ్యాపారులు ఈ ఏడాది రూ 28 వేలకు కొనుగోలు చేస్తామని చెబుతు న్నారన్నారు. ఈ ఏడాది నాణ్యత గల పొగాకు తక్కువగా రావడంతో లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు స్పందించి రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆదుకోవాలన్నారు.

రైతుల ధర్నాపై వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ స్పందించారు. 2024-25 పంటకాలం మార్చి 19న ప్రారంభమైందన్నారు. ఇప్పటివరకు 2.5 మిలియన్ల పొగాకు వేలం నిర్వహించామన్నారు. పొగాకు బోర్డు 7.4మిలియన్ కేజీలు అనుమతి ఇచ్చిందన్నారు. 10.6మిలియన్ కేజీలు దిగుబడి వచ్చిందన్నారు. గత ఏడాది ధరలను చూసి రైతులు అధికంగా పొగాకు సాగు చేశారన్నారు. గతంలో కేజీ రూ 230లతో ప్రారంభిస్తే చివరకు రూ 359లు ధర పలికిందన్నారు. ఈ ఏడాది రూ 280ల తో ప్రారంభిం చామన్నారు.వ్యాపారులు పూర్తి స్థాయిలో వచ్చిన తర్వాత అన్నిరకాల పొగాకు గ్రేడ్లను కొనుగోలు చేస్తారన్నారు. గిట్టుబాటు ధరలపై బోర్డు ఈడీ, చైర్మన్, మేనేజర్లు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, లక్కు ప్రసాద్, అరికట్ల పుల్లయ్య, నారాయణ స్వామి పాల్గొన్నారు.



డిసిపల్లి పొగాకు బోర్డు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు

16 ఆలయాల్లో నిత్య అన్నప్రసాదం

దేవాదాయ శాఖా మంత్రి 'ఆనం'

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం సంతపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష వివరాలు, సిఎం ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అమలుచేస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆలయాల్లో అన్న ప్రసాదం పూర్తిస్థాయిలో జరగాలని, రోజువారీగా మెనూ తయారు చేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ఏడు ఆలయాలలో అన్న ప్రసాదం వితరణ ఇప్పటికే జరుగుతుందన్నారు. మరో 16 ప్రముఖ దేవాలయాలలోఅమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒకటి రెండురోజులు మాత్రమే తెరిచే ఆలయాలుకొన్ని ఉన్నాయన్నారు. కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీనరసింహ ఆలయం ఒకటి అని మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికీ ఇకనుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు. ఆలయాల్లో ఆగమ పండితుల నిర్ణయాల మేరకు పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆలయంలోనూ భక్తులకు సంతప్తికరంగా దర్శన, వసతి ఏర్పాట్లు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.



మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ముగిసిన మేడే సాంస్కృతిక ఉత్సవాలు



సభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో ప్రపంచ కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని గత కొన్ని రోజులుగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేడే సాంస్కృతిక ఉత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ నుంచి పూలే దంపతుల విగ్రహం సెంటర్ వరకు కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. మేడే సాంస్కృతిక ఉత్సవాలను పురస్కరించుకోని కార్మికులకు నిర్వహించిన క్రీడా పోటీలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రతినిత్యం తమ పనులతో తీరిక లేకుండా ఉంటారని,వీరు సెలవులు తీసుకోవడం, చేస్తున్న పనిలో అలసిపోయి కొద్ది పాటి సమయం విశ్రాంతి తీసుకోవడం అనేది చాలా తక్కువగా కనిపిస్తాయన్నారు. అటువంటి వారందరినీకి సిఐటియు సంఘటితం చేసి ఆటవిడుపుగా మే డే సందర్భాన్ని పురస్కరించుకోని క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తెలుసుకోని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి అమలు చేస్తున్న 'ఈ శ్రమ' పథకంలో చేరి లబ్ధిపొందాలన్నారు. సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో మేడే సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించిన క్రీడా పోటీలల్లో ప్రతిభను కనపరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర అధ్యక్షులు ఎశ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆర్ శ్రీనివాసులు, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, నాయకులు కత్తి పద్మ, సిఐటియు నాయకులు మూలం ప్రసాద్, కె.పెంచలనర్సయ్య, పలువురు సిఐటియు నాయకులు , హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు.



కార్మిక ప్రదర్శన దృశ్యం

'స్వచ్ఛ ఆంధ్ర'లో భాగస్వాములు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతినెలా మూడో శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం 17న బీట్ ద హీట్ కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిని దష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాల ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు, ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు, వడదెబ్బ బారినపడివారి కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని సూచించారు.



కందుకూరు మండలం, మాచవరంలో..

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

యుక్త వయసులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు 'కిశోరి వికాసం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కందుకూరు సిడిపిఓ శిర్మిష్ట అన్నారు. మండలంలోని మాచవరం అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం,పరిశుభ్రత, లైంగిక , పునరుత్పత్తి ఆరోగ్యం, రక్షణ మరియు ఇతర యుక్తవయస్సు సమస్యల గురించి అవగాహన కల్పించారు. సిడిపిఓ శర్మిష్ట తో పాటు సూపర్వైజర్ ప్రభావతి,మహిళా పోలీస్ లింగబత్తిన కల్పన, వరల్డ్ విజన్ సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు , బాలికలు పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని తెట్టు -2 సెక్టార్ పరిధిలోని కర్లపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కామేశ్వరి మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హింసను వివరించారు. ఇటీవల మహిళలపై వివిధ రూపాల్లో అఘాయిత్యాలు జరుగు తున్నాయనారు. వాటిపట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాల న్నారు. అదేవిధంగా మహిళల సంరక్షణకు ప్రభుత్వాలు కల్పించిన చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త లు జి .సుభాషిని కే.విజయ్ కుమారి. మహిళా పోలీస్ ఎస్.కె నజియాబి పాల్గొన్నారు



గుడ్లూరు రూరల్లో..

'పది' విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఐఎంఎ హాల్‌లో ఈ విద్యాసంవత్సరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలల్లో చదువుతూ పది పరీక్షా ఫలితాల్లో 570 మార్కులకు పైగా సాధించిన 48 మంది విద్యార్థులకు కటారి తిరుపాల్ స్మారక ఎస్ఎస్‌సి టాపర్స్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైన రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 596 మార్కులు సాధించిన కెఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి ఎస్ సాయి చరణ్‌కు డాక్టరు మాదాల వెంకటేశ్వరరావు, డాక్టర్ సుజాతమ్మ చారిటబుల్ ట్రస్టు తరపున రూ.10 వేల నగదు, ఫైల్ బ్యాగు బహూకరించారు. ద్వితీయ స్థానంలో 594 మార్కులు వచ్చిన ఇద్దరి విద్యార్థులకు రూ. 7 వేలు చొప్పున అందజేశారు. మూడో స్థానంలో 593 మార్కులు సాధించిన వారికి రూ.6 వేలు అందజేశారు.మొత్తం 42 మందికి రూ. 5 వేల చొప్పున నగదు బహుమతులను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వైఓ నందన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యులు కోటమిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ విద్యకు ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చదువు విషయంలో ప్రతి విద్యార్థికి అండగా ఉంటానని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ మేనమామ కటారి తిరుపాల్ తమను చదివించి ఈ స్థాయికి తీసుకొచ్చారన్నారు. ఆయన స్ఫూర్తితో సామాజిక బాధ్యతతో మున్సిపల్ స్కూల్లో చదివే బలహీన, మధ్యతరగతి విద్యార్థులను 20 ఏళ్ల నుంచి ప్రోత్సహిస్తున్నా మన్నారు. కమిషన్ వైఓనందన్ విద్యార్థులకు మంచి స్ఫూర్తిదాయకమైనటువంటి సందేశం ఇచ్చారు. వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి.చదువు యొక్క ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాతమ్మ , మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, మాదాల వెంకట కష్ణ , మాదాల రాజేష్ పాల్గొన్నారు. ఇంకా కార్యక్రమానికి సంధానకర్తగా 20 ఏళ్ల నుంచి కమతం సుబ్బారావు వ్యవహరిస్తున్నారు. .కేఎన్ఆర్ హై స్కూల్ ప్రధా నోపాధ్యాయులు విజయ ప్రకాష్ ,ఆర్ఎస్ఆర్ ప్రధానో పాధ్యాయులు మధుసూదన్ రావు పి.రమేష్ , రవీంద్ర ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వెంకట్రావు మురళి , రామ్మోహన్ ఎస్కే మస్తాన్,ధనరాజు , అందరు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశం ఇచ్చారు.



విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి



బుద్ధ జయంతి వేడుకల్లో పాల్గొన్న జనం

బుద్ధ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద గౌతమ బుద్ధుని 2569 వ జయంతిని 'ధర్మచక్ర ఫౌండేషన్' ఆధ్వర్యంలో మంగళవారం గాండ్ల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీహార్, బుద్ధగయ లోని "బౌద్ధ మహా విహారను భౌద్ధులకే అప్పగించాలనే ప్రపంచ బౌద్ధుల శాంతి ఉద్యమానికి మద్దతుగా కాండిల్స్ వెలిగించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డి వీరనారాయణ అధ్యక్షత వహించగా ఎఎడి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గేరా చిరంజీవి, పాలేటి కోటేశ్వరరావు సింగరాయకొండ ధమ్మచక్ర బుద్ధ విహార అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, ఎంఇఓ బండి గోవిందయ్య,బిటిఎ కార్యదర్శి కల్లగుంట మోహనరావు, పోకూరి కోటయ్య, ముప్పవరపు కిషోర్, మాలకొండయ్య, పర్రె వెంకట్రావు, షేక్ అబ్దుల్లా, కొండలరావణ్, రాము, వాలేటి మాలకొండయ్య ఉన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో బుధవారం ఉదయం. 10.30 గంటలకు కలెక్టర్ ఆదేశాల మేరకు కందుకూరు మండలము లోని అన్నీ శాఖలకు సంబంధించి ప్రజా సమస్యలపై మండల పరిషత్ కార్యాలయములో ప్రజా సమస్యల వేదిక నిర్వహిస్తునట్లు తహశీల్దార్ తెలిపారు. సబ్ కలెక్టరు శ్రీపూజ పాల్గొంటారన్నారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించాచరు.



వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. మంగళవారం విద్యార్థులకు ఆసనాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. కథలు చదివించడం, చెప్పించడం ఆటలు ఆడించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. యోగ మాస్టర్ విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు.

20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు, ఎఐటియుసి పిలుపు



కందుకూరులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి కె సురేష్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో సిఐటియు ,ఎఐటియుసి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను నిరసిస్తూ స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో మంగళవారం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్‌కె సల్మా, ఎఐటియుసి నాయకులు మురళి అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె సురేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల హక్కులను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను విధించి, కార్మికులను యజమానులకు బానిసలుగా తయారు చేసిందని విమర్శించారు. ఈ విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా మే 20వ తేదీన సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎ గౌస్, జివిబి కుమారు, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుయఫ్ నాయకులు దాసరి రమణయ్య, అంగనవాడి నాయకులు రాజేశ్వరి, ఎస్.కె రహంతున్నీసా బేగం, ఏఐటియుసి నాయకులు బూసి సురేష్, ఎ ఆనందమోహన్, రవి, మున్సిపల్ వర్కర్స్, కే రమణమ్మ, వడ్డిమొక్కల రవణమ్మ, ఆసుపత్రి సానిటరీ వర్కర్స్, రత్తమ్మ, ఐద్వా నాయకురాలు ఎస్కె మున్వర్ సుల్తాన్,సిఐటియు నాయకుడు ఎస్ పవన్ కుమార్ ఉన్నారు.



సదస్సుకు హాజరైన కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నెల్లూరు రూరల్ కమిటీ పిలుపుమేరకు డైకాస్ రోడ్ సెంటర్లో స్థానిక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ మాట్లాడుతూ సమ్మెలో సిఐటియు అనుబంధ రంగ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నిధులు వెంటనే కార్మికులకు అమలు చేయాలని పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే ఇవ్వాలని కార్మికులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూరల్ అధ్యక్షులు ఎస్.కె ఖలీల్ సిఐటియు నాయకులు సుధాకర్ షాన్వాజ్ ఎగ్ బాల్ ఖాదర్ కరిముల్లా పెంచలయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు



నెల్లూరు రూరల్లో...

'పాలిటెక్నిక్'తో అనేక ప్రయోజనాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు పాలిటెక్నిక్ చదివితే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ విభాగం అధ్యాపకులు షేక్.సల్మా పేర్కొన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సల్మా మాట్లాడుతూ పాలిటెక్నిక్ వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. 100శాతం ఉద్యోగ అవకాశము వస్తుందని చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడవచ్చని విద్యార్థులను, తల్లిదండ్రుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు బిజిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, డాక్టర్ ఎం ప్రసాద్, ఆదిశేషయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భవిష్యత్ కోర్సులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు : పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ప్రభుత్వ ఐటిఐలో చేరి తమ భవిష్యత్తును మలుచుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ డీకే నౌషాద్ అన్నారు. కోవూరులోని పడ్డిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిని రూన్నీ రాణి మాట్లాడుతూ విద్యార్థులను ఈ కెరియర్ గైడెన్స్ పై పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని భవిష్యత్తుకు ఉపయోగపడేలా కోర్సులపై దృష్టి పెట్టాలన్నారు.

కంటైనర్ ఢీకొన్న బైక్

ప్రజాశక్తి కోవూరు: కోవూరులోని సాయిబాబా గుడి సమీపంలో ఉన్న జాతీయ రహదారి ప్రాంతంలో బ్రిడ్జిపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కావలి వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న మోటార్ బైక్ బ్రిడ్జి పై ఆగి ఉన్న కంటైనర్‌ను వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో కొడవలూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన మదన్, కిషోర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు విషయం తెలుసుకున్న కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన ఇరువురిని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జాతీయ రహదారిలో టాఫిక్కు అంతరాయం కలగకుండా హైవే పోలీసులు చర్యలు చేపట్టారు.

సకాలంలో పాఠ్యపుస్తకాలు అందజేయాలి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పడ్డిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి ఉన్న విద్యా పరమైన పుస్తకాలు, బ్యాగ్లను సమగ్ర శిక్ష సిఎంఒ కె. వెంచలయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సకాలంలో వాటిని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్యాగ్ నాణ్యతను పరిశీలించి క్వాలిటీ బాగున్నాయని కితాబిచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒ, రమేష్, సిఎంఆర్‌టి ఉన్నారు.

'అన్నదాత సుఖీభవ' మార్గదర్శకాలు

ప్రజాశక్తి కలువాయిపాడు : రైతులకు ఎంతో ప్రయోజనకరమైన అన్నదాత సుఖీభవ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను మార్గదర్శకాలను విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో రవికుమార్ తెలిపారు. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.14 వేల, కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.6 వేలు చొప్పున ఒక సంవత్సరానికి రూ.2 వేలు సాగు ఖర్చుల కోసం రైతుల బ్యాంకు ఖాతాలో దఫదఫాలుగా జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. 20వ తేదీ లోపు సంప్రదించి వారి ఆధార్, ల్యాండ్ సీడింగ్ వివరాలను ధ్రువీకరించుకోవాలన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు పరిష్కారం

ప్రజాశక్తి-కోవూరు: రైతులు అధికారులతో సహకరించి భూ రీసర్వే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూషతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం 100 సంవత్సరాల క్రితం రూపొందించిన రికార్డుల ఆధారంగా భూ లావాదేవీలు నిర్వహిస్తున్నామన్నారు. అధ్యాధునిక శాటిలైట్ టెక్నాలజీని వినియోగిస్తూ లాండ్ రీసర్వే ప్రక్రియ ద్వారా ఒక గ్రామంలో ప్రభుత్వ భూములు ఎన్ని వున్నాయి పట్టా భూములు ఎన్ని వున్నాయి అనే లెక్కలన్నీ తేలుతాయన్నారు. గ్రామాలలో భూవివాదాలు పరిష్కరించడానికి రీసర్వే గ్రామసభ ప్రధాన ఉద్దేశమన్నారు. ల్యాండ్ రీ సర్వే ద్వారా భూ క్రయ విక్రయాలలో జరిగే మోసాలను అరికట్టవచ్చు కాకుండా, భూ ఆక్రమణలను కూడా అరికట్ట వచ్చునన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి, తహశీల్దార్ నిర్మలానంద బాబా, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మధు, ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నాజర్, ఎంపిపి పార్థుని, కోవూరు టిడిపి అధ్యక్షులు ఇంట మల్లారెడ్డి, స్థానిక నాయకులు వేగూరు సుబ్బానాయుడు, దారా విజయబాబు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలరవి, గుత్తికొండ వెంకయ్య, మల్లికార్జున, నాగిరెడ్డి, శ్యామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారా క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్

ప్రజాశక్తి-కావలి : దివ్యాంగుల కుటుంబాలలో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని, పారా క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3శాతం రిజర్వేషన్‌లు కల్పించి అమలు చేయనున్నట్లు రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. డైరెక్ట్ రిక్రూట్మెంట్లలో ఈ రిజర్వేషన్ తప్పని సరిగా ఉంటుందని రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి వి.రామస్వామి, జిల్లా ప్రెసిడెంట్ టి.సి. మాల్యాద్రి నాయుడు, సెక్రటరీ యాదగిరి స్పష్టంచేసిన సంస్థ గౌరవ అధ్యక్షుడు ఖాదర్ బాషా స్పష్టం చేశారు. మంగళవారం కావలి పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, ప్రభుత్వ నిర్ణయాలను తెలియజేసే గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. దివ్యాంగులకు ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో 3శాతం రిజర్వేషన్ కల్పించడం దివ్యాంగుల ఆర్థికాభివృద్ధికి, సామాజికంగా వారు ఎదగడానికి ఎంతగానో దోహదపడుతుందని ఇలాంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆంధ్రప్రదేశ్ పారా క్రీడల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగబాబు, చరిత కుమార్, రామ్ తేజ్, రంగనాథ్ తదితర క్రీడాకారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-వింజమూరు : మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం లైబ్రేరియన్ నిరుప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రరీ విశిష్ట పుస్తకాల వల్ల ప్రయోజనాలు వంటి ఉపయోగాలను తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రపంచ పుస్తక సమీక్ష, కథలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్జీవో శేఖర్ ప్రజలు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి : కావలి ప్రజలు గ్రామదేవతగా కొలుచుకునే శ్రీ కలుగోళ శాంభవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఆలయ అధికారులు, నాయకులతో కలిసి కలుగోళ శాంభవి అమ్మవారిని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : కోర్టు విజ్ఞాన కార్యక్రమంలో భాగంగా స్థానిక హెచ్‌ఆర్ అంగన్వాడీ కేంద్రంలో బాలల హక్కులు పరిరక్షణ పోలీసు చట్టాలపై సిడిపిఒ వి.సునీత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలపై దుర్మార్గపు అఘాయిత్యాలు వారిపై నిర్లక్ష్యాన్ని నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లు తేజస్విని, షాను, మహిళా పోలీస్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని బిట్రగుంట ఎస్సై బొజ్జా నాయక్ పేర్కొన్నారు. మంగళవారం బోగోలు బజార్ సెంటర్లో వాహన తనిఖీ చేసి పత్రాలు లేని వాహనాలకు చలానాలు విధించారు. బోగోలు మండల పరిధిలో ప్రాంతాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు ఉన్నా గ్రామంలో అనుమానిత కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నా వెంటనే పోలీస్ స్టేషన్ నెంబర్ 08626-246233, బిట్రగుంట ఎస్సై సెల్ 9440796338 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విజయ్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

17న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు బోయళ్ల పద్మజా రెడ్డి అధ్యక్షతన 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు.

'ఉదయగిరి' అంటే ప్రత్యేక అభిమానం

- విపిఆర్ అమృతధార ప్రారంభోత్సవంలో ఎంపి వేమిరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గం అంటే ఒక ప్రత్యేక అభిమానం ఉందని, ఇవి రాజకీయ పరమైన వ్యాఖ్యలు కావు.. అభిమానంతో వచ్చే మాటలు అని విపిఆర్ ఫౌండేషన్ అధినేత ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అమృత ధార ఆర్ఒ ప్లాంట్ ప్రారంభోత్సవంకు కొండాయపాలెం పంచాయతీ వెంకట్రావుపల్లిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన ప్రారంభంకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ వాటర్ ప్లాంట్లను అందించడం కాదని వాటిని ఉపయోగంలో ఉంచడమే పెద్ద బాధ్యత అన్నారు. ఈ బాధ్యతను విపిఆర్ ఫౌండేషన్ ద్వారానే తీసుకొని ప్రారంభించిన ప్రతి ప్లాంట్ ఉపయోగంలో ఉండేలా చూసుకుంటున్నామన్నారు. జిల్లాలో 172 ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని ఉదయగిరి నియోజక వర్గంలో ఇప్పటికే 32 ఏర్పాటు చేశామని మరి నాలుగు ఏర్పాటుకు గ్రామం నుండి ప్రజలు కోరి ఉన్నారని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 150 ట్రైసైకిల్ పంపిణీ చేశామని ఈ ట్రై సైకిల్ వారికి అత్యంత అవసరమని గతంలో తీసుకున్న వారు కనపడి గ్రామంలో బంధువులను గ్రామ సెంటర్‌కు పోయి అందరిని పలకరించుతూ సంతోషంగా గడుపుతున్నామని తెలిపి ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. మరో నలుగురు ట్రై సైకిల్ అడిగి ఉన్నారని ఈ ట్రై సైకిల్ అవసరమైన ప్రతిఒక్కరికీ అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాంతానికి నియోజకవర్గానికి ఎంఎల్‌ఏగా కాకర్ల సురేష్ రావడం అందరి అదృష్టమన్నారు. ప్రతి గ్రామంలో నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అలాంటి అనుభవం ఉన్నవారితో ముందుకు సాగడం మంచిదని ఈ వాటర్ ప్లాంట్‌ను ఇవ్వడం గొప్పతనం కాదని వాటిని నడిపించుకోవడమే గ్రామం బాధ్యతన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి చేయడానికి కారణం ఆయన పార్టీ పైన ఉన్న అభిమానం కార్యకర్తల సమైక్యపై ఉన్న అభిమానమే అని ఆయనను ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా తమను కలవడం సంతోషంగా ఉందని మీరందరూ కలిసి ఎంఎల్‌ఏగా కాకర్ల సురేష్ ఎంపిగా తనను గెలిపించడం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తీసుకురావడం మరింత సంతోషంగా ఉందన్నారు. పథకాలు రావడం ఆలస్యం అవుతుందని భయపడద్దని ఆయన ముందుకు సాగేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశారని మొదటగా తల్లికి వందనం అన్నదాత సుఖీభవతో ముందుకు వస్తున్నారన్నారు. ముందుగా ఎంఎల్‌ఏ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంపై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఒక మంచి అభిప్రాయం ఉందని, ఆయన నియోజకవర్గంలో ఇప్పటికే అనేక వాటర్ ప్లాంట్లను సొంత నిధులతో ఏర్పాటు చేశారని ఇలాగే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఆయన సహకారాలు మనకు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్, సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ కంభం విజయరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్, మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, ఎస్‌సి సెల్ నాయకులు నల్లిపోగు రాజా, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, యువ నాయకులు సాయి కూటమి నాయకులు బాలకృష్ణారెడ్డి, ఏడుకొండలు, రామయ్య, లక్ష్మయ్య, అంకయ్య, జ్యోతి, హరీష్, జల్సా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపి, ఎంఎల్‌ఎ తదితరులు

ఎంఎల్‌ఎ కాకర్లకు బెల్ట్ షాపుల దెబ్బ..

విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం వచ్చిన ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌కు గ్రామంలో బెల్ట్ షాపులు వద్దు తొలగించాలని గ్రామ మహిళ నిరసన దెబ్బ తగిలింది. మంగళవారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలోని వెంకట్రావుపల్లి గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గ్రామం మహిళ ఆవేదనతో ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాకర్లకు నిరసన దెబ్బ గ్రామ మహిళలతో ఎదురైంది. ఎన్నడూ లేని విధంగా గ్రామంలోని మద్యం షాపులు ఉన్నాయని వాటిని తొలగించాలని ఉపాధి పనులు కల్పించాలని పనులు కోరిన చూపించడం లేదని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించి ముఖ్యంగా తమ భర్తలు గ్రామంలో మద్యం షాపులు ఉండడంతో విచ్చలవిడిగా తాగుతున్నారని వాటిని తొలగించాలని అలాగే గ్రామంలో ఉపాధి పనులు చేసేందుకు పనులు కోరిన పనులు చూపించడం లేదని మహిళలు వాపోయారు. వెంటనే స్పందించిన ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులుకు బెల్ట్ షాపులు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తొలగింపు చర్యలు తీసుకోకపోతే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పనులు కల్పించమన్న కల్పించలేదని అసలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎందుకు ఉన్నారంటూ వారిపై మండిపడ్డారు. ఈ రెండు విషయాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని గ్రామ మహిళలకు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను వేణు

17 నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మే 17 నుండి 26వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు అన్నమయ్య జిల్లాలో జరగనున్నాయని ఈ శిక్షణా తరగతులలో జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆత్మకూరు పట్టణ కమిటీ సమావేశం ఆత్మకూరులోని స్థానిక చెర్లో రమణారెడ్డి భవన్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మే 17 నుండి 26 వరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు అన్నమయ్య జిల్లాలో జరగనున్నాయి అని ఈ శిక్షణా తరగతులలో జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఈ శిక్షణ తరగతులు నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమ బాట పట్టేందుకుగాను ప్రతీక కానున్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్న ఇప్పటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించక పోవడం, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు ఏవి కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్లక్ష్యాన్ని విడిచిపెట్టి విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా రానున్న విద్యా సంవత్సరం నుండి ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరిం చారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు పట్టణ నాయకులు నాని, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కావలి : ప్రెస్ విలువలను దిగజార్చిన రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా త్వరలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకుల సమక్షంలో, జిల్లా ప్రెస్ సంబంధించి యూనియన్ ప్రెసిడెంట్ల అందరినీ కూడా కావలికి ఆహ్వానించి కావలిలో ఉన్న అందరి రిపోర్టర్ల సమక్షంలో కావలిలో ప్రెస్‌క్లబ్‌కి శంకుస్థాపన చేస్తామని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఎప్పుడు కూడా ప్రెస్ వారిని గౌరవిస్తుందని, ఎప్పుడు కూడా ప్రెస్‌కు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కులదూషణలు సరికావు..

ప్రజాశక్తి-కావలి : మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కమ్మకులాన్ని దూషిస్తూ, అమృత్ పైలాన్‌ను కూల్చి వేశారని సోమవారం తన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎ.ఎం.సి. మన్నెమాల సుకుమార్ రెడ్డి ఆరోపించారని ఈ విధంగా కమ్మకులాన్ని దూషించిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నైజాన్ని కమ్మవారి సేవాసమితి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. కావలి పట్టణానికి కేటాయించిన అమృత్ పథకం కేవలం కమ్మవాళ్లు నీరు తాగేందుకే కాదని, పట్టణంలోని 17వేల కుటుంబాలకు 178 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి శాశ్వత" తాగునీటి వసతి కల్పించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తమ మనోభావాలను దెబ్బ తినే విధంగా మాట్లాడడాన్ని కమ్మవారి సేవా సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ ప్రకటనలో సమితి అధ్యక్షులు మాకినేని మాల్యాద్రి నాయుడు పేర్కొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ శివార్లలోని గిరిజన కాలనీలలో నివసించే యానాది సామాజిక వర్గ ప్రజలకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి తెలిపారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దిన వారోత్సవాలలో భాగంగా మంగళవారం చెరువుకట్ట సంఘం గిరిజన కాలనీలో నివసించే 90కుటుంబాలకు దుప్పటి, చీర,లుంగీ, తువ్వాలలతో కూడిన దుస్తుల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదన రావు, రెడ్‌క్రాస్ వాలంటీర్లు పద్మావతి, ధీరజ్, భార్గవ్, చరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-శ్రమ పోర్టల్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : అసంఘటిత కార్మిక రంగంలో పనిచేసే కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్ను కార్మిక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత నమోదు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గౌల్బాషా అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎంపిడిఒ శ్రీహరిరెడ్డితో ఈ-శ్రమ్ పోర్టల్‌కు సంబంధించి ప్రత్యేకంగా చర్చించారు. నమోదు చేసుకున్న వారికి 12 అంకెలున్న యూనివర్శల్ ఐడీనెంబర్ వస్తుందన్నారు. కార్మికశాఖాధికారి అనిల్‌కుమార్, తదితరులున్నారు.

విట్స్‌లో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-కావలి : విట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 17న జరగబోతున్న "ఐసికేర్ - 2025" అంతర్జాతీయ సదస్సు సందర్భంగా మంగళవారం బ్రోచర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విద్యాధర కుమార్ రెడ్డి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఇన్చార్జి డాక్టర్ లిఖిత్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ ప్లేస్మెంట్ డైరెక్టర్, విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ, "ఈ సదస్సు ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని, ఈ సదస్సును ఉపయోగించుకోవాలని" పిలుపునిచ్చారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ


ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 18మంది లబ్ధిదారులకు సంబం దించిన రూ.19,94,427 చెక్కులను కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలో రూ.3,78,53,633 సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, తదితరులున్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వైకుంఠపురంలోని అనపగుంట పూడికతీత పనుల ను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం పరిశీలిం చారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనపగుంటలోకి మురుగు నీరు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూడికతీత పనులు వలన సమీపంలోని బావుల నీరుకూడా కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రజలు, అధికారులు అందరి సూచనలతో అనపగుంటకు ఒక కొత్త రూపం తీసుకువస్తామని తెలిపారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

- బాధితుడు సంఘం సునీల్



ప్రజాశక్తి ఇందుకూరుపేట : తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని నర్సాపురం మొత్తలు వాస్తవ్యులు సంఘం సునీల్ వాపోయారు. మంగళవారం మొత్తలు గ్రామంలోని ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు పనిగట్టుకుని తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని సదరు వ్యక్తులు భారీ మూల్యం చెల్లించుకోవడం తప్పదన్నారు. ప్రభుత్వ అనుమతులతో 242-1 సర్వే నెంబర్‌లో తాను నివాస గృహం నిర్మించుకున్నానని కానీ మైపాడు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పనిగట్టుకుని తాను నివాసం ఉంటున్న ఇల్లు ప్రభుత్వ భూమి అని మీడియా సమావేశం నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. తాను గత 12 సంవత్సరాల నుంచి సదరు సర్వేనెంబర్ గల స్థలంలో నివాసం ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే సోమవారం తమపై మైపాడు గ్రామానికి చెందిన వ్యక్తి పనిగట్టుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని వాపోయారు. అందులో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. ఇకనైనా ఇలాంటి ప్రచారాలు మానుకుని ఉండాలనీ హితవు పలికారు. సదరు వ్యక్తి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.



సిపిఎం నేతల ప్రగాఢ సానుభూతి

ప్రజాశక్తి-కోవూరు

సంగం వెళ్లి అక్కడ కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో నీటి ఉధృతిలో ఈతకు వెళ్లి మృతి చెందిన విషయం తెలుసుకొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆ కుటుంబం మనోధైర్యాన్ని కలిగి ఉండాలని కోరారు. పిల్లలు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఈతకు వెళ్లి తల్లి తండ్రులకు కడుపు శోకం కలిగించకుండా జాగ్రత్తగా వుండాలని కోరారు. అలాగే మండలంలోని ఎంటిఎస్ వద్ద నివాసం ఉంటు కాలువలో మునిగి చనిపోయిన మతదేహాలకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు, పుల్లయ్య, శేషయ్య, హరి, సుబ్బారావు, పెద్దన్న, బుజ్జియ్య, కుమార్ ఉన్నారు.

ఎంఎస్ఎంఇ చైర్మన్‌తో అళహరి భేటి

ప్రజాశక్తి - కావలి



ఎం.ఎస్.ఎం.ఇ. చైర్మన్, శివశంకర్‌ను మంగళగిరి ఆఫీస్ లో వారి ఛాంబర్‌లో మంగళ వారం మర్యాద పూర్వకంగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ కలిశారు. త్వరలో కావలిలో నిర్వహించ బోతున్న ఎంటర్ప్రీనియర్షిప్ ప్రోగ్రామ్ గురించి ఎం.ఎస్.ఎం.ఇ. చైర్మన్ తో చర్చించారని వారు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారని ఎంటర్ప్రీనియర్స్‌గా యువతను ప్రోత్సహించి వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని ఉమ్మడి ప్రభుత్వం తరుపున తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధికి సహకరిస్తా..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు వాటి అభివృద్ధికి పూర్తి సహకారం అందజేస్తానని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో మంగళవారం ఓ ప్రయివేట్ కళాశాలలో జరిగిన ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాబ్‌మేళాలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకే ప్రభుత్వం జాబ్‌మేళాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఖయ్యూం ఖాన్, సెట్నల్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయి మెంట్ అధికారి వినయ్ కుమార్, నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, కమిషనర్ బాలకష్ణ, పట్టణ అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికష్ణ, టిడిపి నాయకులు టంగుటూరు మల్లారెడ్డి, తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఎపి మున్సిపల్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో బాగంగా 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలోకి వెళ్ళుతున్నట్లు మున్సిపల్ కార్మికులు కమీషనర్ జి. శ్రావణ్ కుమార్‌కు మంగళవారం ఎఐటియూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లె అంకయ్య సమ్మె నోటీసును అందజేశారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ధరలను నియంత్రించాలని, దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ కార్మికులు కనీస వేతనాలు రూ.25 వేలు అమలు చేయాలని, ప్రభుత్వం రంగ సంస్థలను పరిరక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ 20న సమ్మెకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి వై అదినాయణ టి వేంకటేశ్ రాజేష్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

పువ్వాడి కవిత, భర్త సురేంద్ర, డోర్ నెం.7-1-463, పెద్దతోట, రంగనాయకులపేట, నెల్లూరు సిటీ నేను **తేది: 8-5-2025** న నా ఒరిజినల్ రిజిష్టరు **డాక్యుమెంట్లు నెంబర్లు 7815/1990** మరియు **986/1983** బాలాజీ నగర్‌లోని నా స్నేహితుని ఇంటి వద్ద నుండి అన్నపూర్ణ అపార్ట్‌మెంటు జెరాక్స్ కొరకు మోటారు బైకులో తీసుకొని పోవుచుండగా మార్గ మధ్యలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

పువ్వాడి కవిత, భర్త సురేంద్ర,
డోర్ నెం.7-1-463, పెద్దతోట,
రంగనాయకులపేట, నెల్లూరు సిటీ.
సెల్ నెం: **9014409809**

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 163 / 2023

Canara Bank, Brindavanam Branch, Nellore Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
1. Golla Purushotama Rao and another - Defendants

Notice

To,
D2. P.Venkateswarlu,
S/o **Krishnaiah,** residing at H.No.3-12-19, Nagendra Nagar, Nellore - 524002.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

Before The Principal District Judge : Nellore
E.P.No. 529 / 2019
O.S.No.138 / 2015

Godaparthi Parvathi - DHR
Versus
Bagalkota Ravindranadh - JDr

Notice to JDr

Bagalkota Ravindranadh,
S/o **Pandu Ranga Rao,**
D.No.25-2-180, Flat No.308, 3rd Floor, Pavani Plaza, Simhapuri Centre, Vedayapalem, Nellore City.

పై నెంబరు కేసులో డిక్రీ హోల్డరు మీ మీద పై వారి కోర్టులో Execeation Petiton లో Sale Notice నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
Kolla Kondaiah
D.H.R. Advocate, Nellore.
Cell: **94403 29217**

In the Court of the Principal District Judge : Nellore
I.A.No. 302 / 2023
A.S.No. /2023

Ravipati Sreehari - Petitioner / Appellant
Vs
Edupalli Nageswara Rao - Respondent / Respondent

Notice to Respondent

Edupalli Nageswara Rao,
S/o **E.Venkateswarlu,** Working as ESMGRI (in the office of Signal Inspector) SSE Office / Signals, South Central Railways, Bitragunta of SPSR Nellore District, residing at Musunuru Village, Kavali Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు/అప్పిలెంటు మీ మీద పై వారికోర్టులో అప్పిల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం. 302/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

రామిరెడ్డి రోజారెడ్డి
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు న్యాయవాది,
నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE, PRAKASAM DISTRICT
ARC No. 15/ 2021

Between :
M/s. **Shri Ram Chits (P) Limited,** Markapur Branch Rep. by its Branch Manager / Foreman cum Legal Authorized Holder - Disputant
And
Gonuguntla Bhargavi and others - Opponents

1st **Gonuguntla Bhargavi,** W/o, **Malikarjuna,** aged abount 21 years, R/o. Bombay Road, Buchireddy Palem, Nellore, SPSR Nellore Dist, Mob.9494121624.
2nd **Darsanam Salman Raju** S/o **Deva Das,** aged abount 31 years R/o Sunkesula(V), Markapur(Md),

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.1,53,569/- (Rupees One lakh fifty three thousand and five hundred sixty nine only) against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 27-05-2025 at O/o Deputy Registrar Of Chits, Ongole,10.30 A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE PRAKSAM DIST

In the Court of the Principal District Judge : Nellore
I.A.No. 690 / 2023
A.S.No. /2023

1. Chatlapalli Padmapriya and 2 others - Petitioners / Appellants
Vs
1. Epuru Koteswara Rao @ Ironbandi Kotaiah, and 13 others - Respondents / Respondents

Notice to 4th Respondent

Inmadugu Venkata Subbamma,
W/o Late **Nageswara Rao,**
resident at Naidupet Village and Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనర్స్/అప్పిలెంట్స్ మీ మీద పై వారికోర్టులో అప్పిల్ దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినది. ఆలస్యమును మన్నించమని ఐ.ఎ.నెం. 690/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే18-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

రామిరెడ్డి రోజారెడ్డి
పిటిషనర్స్ / అప్పిలెంట్స్ తరపు న్యాయవాది,
నెల్లూరు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో
M.V.O.P No.315/2024

షేక్ జహిరాబి మరియు వగైరా ... అర్జీదారులు
-వర్సెస్-
వి.వెంకటేశ్వర్లు మరియు వగైరా ... రెస్పాండెంటు

3వ రెస్పాండెంటుకు నోటీసులు

3. మొద్దు ప్రసాద్ తండ్రి యం.పుల్లయ్య, బస్సు డ్రైవర్,బేరింగ్ నెం.ఎ.పి.టి.జె.4114, ఇంటి.నెం.25/2/106,చర్చివీధి, కేశవులునగర్,విద్యాపాలెం, నెల్లూరు, యస్.పి.యస్.నెల్లూరు.

పై నంబరు M.V.O.P లో షేక్ మౌలాలి 8-7-2024 వతేదిన రోడ్డు జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయినాడని అతనికి నష్టపరిహారం రూ. 5,00,000/-లు,ఇందుపైన యం.వి.ఓ.పి కోర్టులో దాఖలు చేసిన రోజు నుండి 12% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 20-6-2025 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 20-6-2025

యం.వి. చక్రపాణి,
యం.మహవిష్ణు,
అర్జీదారుల పరం అడ్వకేట్లు,
కర్నూలు.